# ప్రశాంతంగా కౌంటింగ్

- జిల్లాలో నాలుగింటికి కాంగ్రెస్ మూడు, బీఆర్ఎస్ ఒక స్థానం కైవసం
- సూర్యాపేటలో జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తిలో సామేల్, కోదాడలో పద్మావతి, హుజూర్‌నగర్‌లో ఉత్తమ్ గెలుపు


ఈవీఎంల కౌంటింగ్ చేపడుతున్న అధికారులు

సూర్యాపేట, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు గాను ఒకటి అధికార బీఆర్ఎస్ విజయం సాధించగా మూడింట కాంగ్రెస్ కైవసం చేసుకుంది. సూర్యాపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిపై 4,606ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తుంగతుర్తిలో కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగిన మందుల సామేల్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌పై 51,094 ఓట్ల మెజార్టీ సాధించగా కోదాడలో కాంగ్రెస్ అభ్యర్థిని పద్మావతీఉత్తమ్ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌పై 58,172 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. హుజూర్‌నగర్‌లో నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిపై 44,888 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఉదయం 7గంటలకు కౌంటింగ్ కేంద్రాలకు అధికారులు, సిబ్బంది చేరుకోగా అన్నీ సర్దుకొని ఈవీఎంలను టేబుళ్లపైకి తీసుకొచ్చేందుకు 8గంటలైంది. అప్పుడు ప్రారంభమైన కౌంటింగ్ దాదాపు ప్రతి 20 నిమిషాలకు ఒక రౌండ్ పూర్తై ఫలితాలు వెల్లడించారు. బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల అభిమానులు పెద్ద ఎత్తున కౌంటింగ్ కేంద్రం వద్దకు రాగా దాదాపు కిలోమీటరు దూరంలోనే పోలీసులు వారిని నిలిపివేశారు. పాస్‌లు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతించారు. పది రౌండ్లు పూర్తయ్యాక ఓటమి ఖాయమనుకున్న అభ్యర్థులు ఒక్కొక్కరుగా ఇంటి ముఖం పట్టగా వారి అభిమానులు సైతం వెళ్లిపోయారు. చివరకు నాలుగు నియోజకవర్గాల నుంచి గెలుపొందిన అభ్యర్థులు తమ గెలుపు ధ్రువీకరణ పత్రాలను అందుకుని వెళ్లిపోయారు.

### ఎదురు గాలిలో సైతం నిలబడిన జగదీశ్‌రెడ్డి

ప్రస్తుత ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి కాస్త గాలి వీయడంతోనే రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో సూర్యాపేటలో నాలుగు నియోజకవర్గాలకు గాను మూడు కాంగ్రెస్ విజయం సాధించాయి. ఈ గాలికి ఎదురు నిలబడి ప్రజల మద్దతుతో సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డి విజయం సాధించారు.

# సాఫీగా సూర్యాపేట గెలుపు

- రెండు, మూడు రౌండ్లు మినహా అన్ని రౌండ్లలో బీఆర్ఎస్‌దే మెజార్టీ
- కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ 4,606ఓట్లతో విజయం
- హ్యాట్రిక్ విజయం సాధించిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి


కౌంటింగ్ కేంద్రంలో అధికారులతో బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్డ్డి

బొడ్రాయిబజార్, డిసెంబర్ 3 : సూర్యాపేట అసెంబ్లీ నియోజకర్గ ఫలితం సాఫీగా సాగింది. రెండు మూడు రౌండ్లు మినహా అన్ని రౌండ్లలో బీఆర్ఎస్ మెజార్టీ కనబర్చి విజయాన్ని సాధించింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. మొదటగా బ్యాలెట్ ఓట్లు లెక్చించాక పట్టణం, మండలాలకు చెందిన ఓట్లను 20రౌండ్లుగా చేసి లెక్కించారు. ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్, చివరి మూడు రౌండ్లు మినహా అభ్యర్థుల్లోనే గాక ప్రజల్లో ఎలాంటి టెన్షన్ లేకుండా గెలుపు నిర్ధారణ జరిగి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వరుసగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించారు. మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4386 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 4418, బీజేపీ 1579 ఓట్లు రావడంతో 32ఓట్లతో కాంగ్రెస్ లీడ్‌లో ఉంది. ఈ సమయంలో అభ్యర్థు ల్లో ప్రజల్లో కొంత టెన్షన్ ఏర్పడింది. మొదటి రౌండే కాంగ్రెస్ కు లీడ్ రావడంతో నాయకులు, కార్యకర్తలు రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీస్తుందని ఇక్కడ ఆ ప్రభావం ఉంటుందోమోనని ఆందోళన నెలకొంది. రెండో రౌండ్‌లో బీఆర్ఎస్ 4,465, కాంగ్రెస్ 3,805, బీజేపీ 1,065 రాగా బీఆర్ఎస్ 660 లీడ్ సాధించడంతో కొంత టెన్షన్ వీడిం ది. మూడో రౌండ్‌లో బీఆర్ఎస్ 4,467, కాంగ్రెస్ 3,512, బీజేపీ 2241 రాగా బీఆర్ఎస్ 995ఓట్లతో లీడ్, నాలుగోరౌండ్‌లో బీఆర్ఎస్ 4,012, కాంగ్రెస్ 2,938, బీజేపీ 2,037 రాగా బీఆర్ఎస్ 1,074లీడ్, ఐదో రౌండ్‌లో బీఆర్ఎస్ 3,863, కాంగ్రెస్ 3,047, బీజేపీ 2,537 రాగా బీఆర్ఎస్ 816లీడ్, 6వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,802, కాంగ్రెస్ 2,909, బీజేపీ 2,377 రాగా బీఆర్ఎస్ 893లీడ్, 7వ రౌండ్ బీఆర్ఎస్ 2,288, కాంగ్రెస్ 2,282, బీజేపీ 2,942 రాగా ఇక్కడ బీజేపీ 654లీడ్ ఇవ్వడంతో ఇక బీజేపీ లీడ్ మొదలైంది అనుకు న్నారు. కానీ అంతలోనే 8వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,617, కాంగ్రెస్ 3,235, బీజేపీ 2,873 రాగా బీఆర్ఎస్ తిరిగి 382 లీడ్‌లోకి రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. 9వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,417, కాంగ్రెస్ 3,287, బీజేపీ 2,900 రాగా బీఆర్ఎస్ 130 లీడ్ ఇచ్చింది. 10వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,877, కాంగ్రెస్ 3,464, బీజేపీ 2,438రాగా బీఆర్ఎస్ 413లీడ్, 11వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,880, కాంగ్రెస్ 3,5 20, బీజేపీ 1,980 రాగా బీఆర్ఎస్ 360లీడ్, 12వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,040, కాంగ్రెస్ 3,683, బీజేపీ 1,314 రాగా బీఆర్ఎస్ 357లీడ్ రావడంతో 12వ రౌండ్ పూర్తి అయ్యేసరికి మంత్రి జగదీశ్‌రెడ్డి 6,014ఓట్ల మెజార్టీతో ఉన్నారు. 13వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,832, కాంగ్రెస్ 4,192, బీజేపీ 1,682 రాగా కాంగ్రెస్ 360 లీడ్ రావడంతో కొంత ఆసక్తి రేపింది. 14వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,286, కాంగ్రెస్ 4,094, బీజేపీ 1,683 రాగా బీఆర్ఎస్ 192 లీడ్, 15వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,280, కాంగ్రెస్ 4,029, బీజేపీ 1,597 రాగా బీఆర్ఎస్ 251లీడ్, 16వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,959, కాంగ్రెస్ 3,514, బీజేపీ 2,480 రాగా బీఆర్ఎస్ 445లీడ్, 17వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,303, కాంగ్రెస్ 3,618, బీజేపీ 1,768 రాగా కాంగ్రెస్ 315లీడ్, 18వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,579, కాంగ్రెస్ 4,008, బీజేపీ 1,850 రాగా కాంగ్రెస్ 429 లీడ్, 19వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,874, కాంగ్రెస్ 4,137, బీజేపీ 2,285 రాగా కాంగ్రెస్ 263 లీడ్, 20వ రౌండ్‌లో బీఆర్ఎస్ 1,206, కాంగ్రెస్ 991, బీజేపీ 453 రాగా బీఆర్ఎస్ 215ఓట్లతో తిరిగి లీడ్‌లోకి వచ్చారు. పోస్టల్ బ్యాలెట్‌లో బీఆర్ఎస్703, కాంగ్రెస్ 1,846, బీజేపీ 326ఓట్లు పోలయ్యా యి. మొత్తంగా బీఆర్ఎస్ 75,136, కాంగ్రెస్ 70,531, బీజేపీ 40,398 ఓట్లు పోల్ కాగా 4,606ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డిపై ఘన విజయం సాధించారు. మొదటి రౌండ్‌తో పాటు చివరి మూడు రౌండ్లలో కాంగ్రెస్ లీడ్ ఇవ్వడంతో కొంత ఉత్కంఠ నెలకొన్నప్పటికీ మిగతా రౌండ్లన్నీ రౌండ్ రౌండ్‌కు బీఆర్ఎస్‌కు లీడ్ రావడంతో ఎలాంటి టెన్షన్ లేకుండా జగదీశ్‌రెడ్డి గెలుపు ఖరారైంది.

### పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ లీడ్

సూర్యాపేట నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ మెజార్టీ సాధించింది. మొత్తం 3,120 పోస్టల్ బ్యాలెట్‌కు గాను బీఆర్ఎస్ 703, కాంగ్రెస్ 1,846, ఇతరులు 141 వచ్చాయి. దీంతో కాంగ్రెస్ బీఆర్ఎస్‌పై 1,143ఓట్ల మెజార్టీ సాధించింది.

# బీఆర్ఎస్ జడ్పీటీసీ ఇంటిపై దాడి

చింతలపాలెం, డిసెంబర్ 3 : చింతలపాలెం జడ్పీటీసీ, బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి సోదరి చింతారెడ్డి చంద్రకళ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు రాళ్లతో దాడి పాల్పడ్డారు. ఈ ఘటన మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. చింతలపాలెం మండలంలోని అడ్లూరు, కిష్టాపురం గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ గెలిచిందని జడ్పీటీసీ చింతారెడ్డి చంద్రకళ, గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఇంటిపై, బీఆర్ఎస్ నాయకులు మరియాదాసు, సుజాత, నాగరాజుతో పాటు కొందరిపై దాడికి పాల్పడ్డారు. కోదాడ డీఎస్పీ ప్రకాశ్ గ్రామంలో జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కిష్టాపురం గ్రామంలో పికెట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**వధువు కావలెను**

అమ్మాయి కావలెను: 1వ అన్ని కులాలు, కోమట్ల అబ్బాయి 35 M.Sc., M.Ed ప్రైవేటు లెక్చరర్ రోజు 700, ఆస్తి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638


దివ్యాంగులకు బియ్యం, నగదు అందిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

నేరేడుచర్ల, డిసెంబర్ 3 : నేరేడుచర్ల వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలతాకోటేశ్వర్‌రావు సమకూర్చిన 25కేజీల రైస్ బ్యాగు, నగదును వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రైజర్ రాచకొండ విజయలక్ష్మి, ఐసీసీ అరుణకుమారి కలిసి పట్టణానికి చెందిన ముగ్గురు దివ్యాంగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షురాలు కొత్తా లక్ష్మణ్, వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలతా కోటేశ్వర్‌రావు, సెక్రటరీ పోలిశెట్టి సంధ్య, సభ్యులు కందిబండ శ్రీనివాస్, నటరాజు, గోపాలకృష్ణ, పరమేశం, మహాలక్ష్మి, సువర్ణ, ఇందిర, రజిత, అనురాధ, అరుణ, రాధిక, లక్ష్మి, స్వాతి, కల్యాణి పాల్గొన్నారు.


మునగాల : తాడువాయి స్టేజీ నుంచి కలకోవకు పోయే దారిలో రోడ్డుకి ఇరువైపులా దట్టంగా అల్లుకున్న చెట్లు

## పచ్చని తోరణంలా రహదారి

మునగాల, డిసెంబర్ 3 : మండలంలోని తాడువాయి స్టేజీ నుంచి కలకోవకు పోయే దారిలో రోడ్డుకి ఇరువైపులా చెట్లు దట్టంగా పెరిగాయి. దట్టంగా పెరిగిన చెట్లు బాటసారులకు నీడనిస్తున్నాయి. దీంతో బాటసారులు చెట్ల కింద సేద తీరుతున్నారు.

## సన్నిధానంలో మాలధారులకు అన్నదానం

కోదాడ రూరల్, డిసెంబర్ 3 : దేవరశెట్టి సురేశ్, ఉమాగౌరి దంపతుల కుమారుడు శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల సన్నిధానంలో ఆదివారం మాలధారులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో దాత కుమార్తె ప్రణీత, నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మవత్ సీతారాంసింగ్, గడ్డం వెంకటసూర్యారెడ్డి, గురుస్వామి రంగారావు, బాలబోయిన వీరయ్య, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.


అన్నదానంలో దాతలు, నిర్వాహకులు